


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 17 ఏప్రిల్ 2025 7 పేజీలు


### ప్రజలకు మరింత

# సమర్ధవంతంగా సేవలందించాలి

- తాగునీటి సరఫరా, సన్న బియ్యం పంపిణీపై ప్రత్యేక దృష్టి
- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక
- సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి
- జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ప్రజా పాలనతో కూడిన తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని (మిగతా 2లో)



# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో?

- రోడ్డు బాగాలేక తండావాసుల అవస్థలు
- ప్రభుత్వాలు మారిన పూర్తికాని బీటీ రోడ్డు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల చెరువు ముందు తాండ రోడ్డుకు మోక్షం ఎప్పుడు కలుగుతుందో అని తండావాసులు ఎదురుచూస్తున్నారు. చెరువు ముందు తండాలో సుమారు నూట అరవై నుండి 200 వరకు జనాభా నివసిస్తున్నారు. ఈ తండావాసులు బీటీ రోడ్డు లేకపోవడంతో మట్టి రోడ్డు గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో వర్షాలు కురిసినప్పుడు రోడ్డు గుంతలమయం కావడంతో చిత్తడిగా మారిపోతుంది. వర్షాకాలంలో తండావాసులు ద్విచక్ర వాహనాలపై నుండి పడి ప్రమాదాల గురవుతున్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బిటి రోడ్డు మంజూరు కాగా పనులు (మిగతా 2లో)




# పోలీసుల పేర్లు పింక్ డైరీలో రాస్తున్న..

- హక్కులు అడిగితే కార్యకర్తలను కొడతారా
- రోడ్డుపై బైటయించిన మాజీ మంత్రి

**సూర్య, భీమ్‌గల్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నిలదీస్తూనే ఉంటానని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు చేపట్టిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడాన్ని నిరసిస్తూ జగిర్యాల ప్రధాన రొడ్డు పై కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బైటయించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లాఠీ చార్జీలకు భయపడేది లేదన్నారు. తాను ఇప్పుడు రోడ్డుపై బైటయించానని ఎంత మంది పోలీసులు వస్తారో రావాలని, వచ్చి లాఠీ చార్జీ చేయాలని(మిగతా 2లో)






### ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు మండల కేంద్రాల్లో

# భూభారతి అవగాహన సదస్సులు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

ఈనెల 17 నుండి 30 వ తేదీ వరకు మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు... జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నేటి నుండి ఈ నెల 30 వరకు జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన భూ భారతి కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడానికి ప్రణాళికలు(మిగతా 2లో)

# మైనర్లకు వాహనాలు నడపడానికి ఇస్తే.. జైలు

- నిజామాబాద్ సీ.పీ పి.సాయి చైతన్య
- ఇక నుండి రోజు జిల్లాలో "మైనర్ స్పెషల్ డ్రైవ్"

2లో



# ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించాలి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. సన్న బియ్యం పంపిణీ,తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత నిస్తూ సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరి ంచాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు బుధవారం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు. వ్యవసాయం, తాగునీటి సరఫరా, మార్కెటింగ్, పౌర సరఫ రాలు, హౌసింగ్, భూభారతి తదితర శాఖల అమలు తీరుపై మంత్రి సమగ్ర చర్చ జరిపారు. ప్రస్తుత వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. స్థానికంగా నీటి వనరులు లేని ప్రాంతాల్లో బోరుబావులు అద్దెకు తీసుకుని ప్రత్యా మ్నాయ మార్గాలలో, ట్యాంకర్ల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. అధికారులు వాస్తవ నివేదికలు ఇవ్వాలని, తాము క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతామని, ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాను పక్కగా పర్యవేక్షిస్తూ, సంబంధిత నీటి పథకాల నిర్వహణ జరుపుతున్న ఏజెన్సీలకు పక్కగా లెక్కింపులతోనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, రోడ్డు నిర్మాణాలు, మరమ్మతు పనులు సక్రమంగా చేపట్టకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే కాంట్రాక్టర్లను విచారణ జరిపి బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి జూపల్లి కలెక్టర్ కు సూచించారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా



కొనసాగుతోందని, నిజామాబాద్ జిల్లా నుండి ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ తదితర జిల్లాలకు సన్న బియ్యం సరఫరా చేస్తుండడం అభినందనీయం అని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ, జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు. కాగా, జిల్లాలో యాసంగిలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా కాగా, వాటిలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేలా ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. మొత్తం 690 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే 426 కేంద్రాల ద్వారా రూ. 562 కోట్ల విలువ చేసే 2.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం అయిన వెంటనే రైతులకు పూర్తి వివరాలతో రసీదులు అందించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. తాగునీటి సరఫరా, ధాన్యం అమ్మకం వంటి అంశాలలో ప్రజలకు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా కృషి చేయాలని హితవు పలికారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని, ఎక్కడైనా అవినీతి అక్రమాలకు తావిస్తే రికవరీ చేయిస్తామని మంత్రి తేల్చి చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు ఐకేపీ మహిళా సంఘాల ద్వారా ఇళ్ళను నిర్మింపజేసి, ఆ తరువాత బిల్లులను మహిళా సంఘాలకు అందించేలా చొరవ చూపాలని అన్నారు. కనిష్టంగా 400 స్క్వేర్ ఫీట్లు, గరిష్టంగా 600 స్క్వేర్ ఫీట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు. సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని, రేషన్ డీలర్ల ఖాళీలను నెల రోజుల్లోపు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, అన్ని రేషన్ దుకాణాలకు సరైన నిష్పత్తిలో కోటా కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని, మండల, గ్రామ స్థాయిలో రైతులతో సదస్సుల నిర్వహణ కోసం నిర్ణీత షెడ్యూల్ ఖరారు చేసుకోవాలని సూచించారు. కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా రెండు రోజుల్లోపు వాటిని అందించాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ పక్షం రోజుల్లో మంజూరీలు తెలిపేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందేలా ఇంటింటి సర్వే ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు మండల కేంద్రాల్లో

# భూభారతి అవగాహన సదస్సులు

(మొదటి పేజి తరువాయి)

సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగా ప్రతీ మండల కేంద్రంలోని రైతు వేదిక లేదా ఇత ర ప్రాంతాలలో భూ భారతి అవగాహన సదసు ్సలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు పాల్వంచ రైతు కేంద్రంలో, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాచారెడ్డి మండలం గజియా నాయక్ తాండా రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని, 19 న ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని రైతు వేదికలో, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు నాగిరెడ్డిపేట రైతు వేదిక లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 21 నా పిట్లం మండల కేంద్రంలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, పెద్ద కొడప్ గల్ రైతు వేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 22 న రామారెడ్డి లో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు రైతువేదికలో, బిక్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు, 23 న గాంధారి రైతువేదికలో ఉద యం 10 నుండి ఒంటిగంట వరకు, సదాశి వనగర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, 24 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు మునూ ్నరు కాపు సంఘం, వీక్లీ మార్కెట్ కామారెడ్డి లో, తాడ్వాయి రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు , రాజంపేట రైతువేదికలో 3.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25 న జుక్కల్ రైతు వేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, బిచ్కుంద శాంతి మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, ఈ నెల 26 న బీబీపేట్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, దోమకొండ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 28 న నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మహమ్మద్నగర్ రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు, బాన్సువాడ రెడ్డి సంఘం లో మధ్యాహ్నం 3.30 నుండి 6 గంటల వరకు, 29 న డోంగ్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, మద్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 వరకు, 30 న బిర్కూర్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, నసురుల్లబాద్ రైతువేదిక లో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సులు నిర్వహించబడుతాయని కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులకు 200 మందికి తక్కువ కాకుండా మండలంలోని ప్రజలు, రైతుల ను ఆహ్వానించాలని, ముఖ్యంగా ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో?

(మొదటి పేజి తరువాయి)

ప్రారంభించారు. కేవలం కల్వర్టుల నిర్మాణం చేశారు. రోడ్డు వేసేందుకు రోడ్డుపై గతంలో కంకర కుప్పలు వేశారు. అప్పట్లో రోడ్డు కొద్దిదూరం అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు. తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సైతం రోడ్డు మంజూరు అయింది. శిలాఫలకం వేసి రోడ్డు పనులకు ప్రారంభోత్సవం సైతం చేశారు. కాగా మళ్లీ అటవీ శాఖ అధికారుల క్లియరెన్స్ లేకపోవడం వల్ల రోడ్డు పనులు ఆగిపోయాయి వచ్చిన నిధులు వేరే గ్రామానికి మళ్లించారని తాండవాసులు ఆరోపిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఈ ప్రభుత్వంలోనైనా అటవీ శాఖ అధికారుల క్లియరెన్స్ లభించి బీటీ రోడ్డు పనులు పూర్తి కావాలని తాండావాసులు ఎదురు చూస్తున్నారు. రోడ్డు కోసం తెచ్చిన సిమెంట్ పైపులు రోడ్డు పక్కన వృధాగా పడి ఉన్నాయి. రోడ్డుపై ఓ కల్వర్టు వద్ద రోడ్డు కోతకు గురవుతోంది.

# మైనర్లకు వాహనాలు నడపడానికి ఇస్తే.. జైలు

సూర్య ఇందూరు



నిజామాబాద్ జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఇప్పటివరకు మైనర్లు వాహనాలు నడుతూ పట్టుబడితే, పోలీసు వారే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు వేసేవారు, మైనర్ డ్రైవింగ్ ను అరికట్టేందుకు, ఇకపై మైనర్లు వాహనం తీసుకుని రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తప్పవని లినిజామాబాద్ నగర పోలీస్ కమిషనర్ . పి. సాయి చైతన్య తెలిపినారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుచన్నవి, ఇకముందు నుండి ఎవరైనా మైనర్ డ్రైవింగ్ చేస్తు దొరికితే, అట్టి మైనర్ ను ,తల్లిదండ్రులు లేదా యజమాని ఎవరైనా %వీ.ఎ ూష్-2019 ూఎవఅఎఎవత్ ూవష్ఱఅశీఅ 199-ూ% ప్రకారము, సంబంధిత కోర్టులలో హాజరుపరచబడును, వాహన యజమానికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష ,25 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతారులి" మైనర్ల పట్టుబడిన వారికి 25 సంవత్సారాల వయస్సు నిండినంత వరకు డ్రైవింగ్ లైసెన్స్ కు అర్హుడు కాదు మరియు అట్టి వాహనం యొక్క రిజిస్ట్రేషను 1 సంవత్సారం వరకు రద్దు చేస్తామని తెలిపారు.లికావున ఎవరు కూడా మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వరాదని తెలియజేస్తున్నాము.

# పోలీసుల పేర్లు పింక్ డైరీలో రాస్తున్న.....

(మొదటి పేజి తరువాయి)

సవాల్ విసిరారు. తమ కార్యకర్తలపై లాఠీ చార్జీ చేసిన పోలీసుల పేర్లు పింక్ డైరీ లో రాస్తున్నామని తాము అధికారం లోకి రాగానే ఎవ్వరిని వదిలేది లేదని హెచ్చరించారు. తాము మంత్రి కార్యక్రమం లో సభ్యతగా, సంస్కారంగా నడుచుకున్నామని ఎలాంటి ఇబ్బంది చేయకున్నా తమ కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. మోస పూరిత హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇవ్వలేక దాటవేత ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. తమ కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులు క్షమాపణ చెప్పే వరకు రొడ్డు పై నుండి కదిలేది లేదని హెచ్చరించారు. రాత్రి 8. 15 వరకు కూడ రొడ్డు పై ధర్నా చేయడం తో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు వచ్చి విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం తో బీఆర్ఎస్ నాయకులు ధర్నా విరమించారు.

# మంత్రిని కలిసిన బాన్సువాడ నాయకులు

సూర్య- బాన్సువాడ.

రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాద్లో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రితోపాటు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేస్ సె ట్కార్ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి జిల్లా, బాన్స్వాడ నియోజకవర్గం రాజకీయ పరిస్థితులపై నాయకులు వారితో ముచ్చటించినట్లు సమాచారం. మంత్రి, ఎంపీ ని కలిసిన వారిలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాప్ సింగ్ రాథోడ్, సోమశేఖర్ రావు, మైలారం భాస్కర్ రెడ్డి, కామారెడ్డి జిల్లారైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుకమ్మసత్యనారాయణలు ఉన్నారు.



# తెలంగాణలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

## - టిటిడి బోర్డు మెంబర్ కు వినతిపత్రం పూర్వ ఏబీవీపీ విద్యార్థుల వినతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎబివిపి పూర్వ కార్యకర్తల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించాలని కోరుతూ తిరుపతి లో మంగళవారం టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డిని కలిశారు.ఎబివిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు,బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రణజీత్ మోహన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న ప్రముఖ దేవాలయాలు కనీస,మౌలిక సదుపాయాలు లేక ఇక్కట్లు పడుతున్నాయని ,ముఖ్యంగా భిక్కనూర్ మండల కేంద్రంలో స్వంత భూములు కలిగి ఉన్న దక్షిణ కాశీగా పిలవబడు తున్న సిద్దిరామేశ్వర దేవస్థానం ఎంతో ప్రాచుర్యం పొందిందని, అయితే భక్తులకు సరిపడా సౌకర్యా లు అంతంత మాత్రమే ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా భారత దేశంలోనే వారణాసి తర్వాత ఎంతో విశిష్టత కలిగిన రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామంలో కొలువైన శ్రీ



కాల భైరవ స్వామి దేవాలయం సైతం స్వంత భూములు కలిగి ఉన్నప్పటికీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామ శివారులో వందలాది మంది తో నిత్యం రద్దీగా ఉండే కోరిన కోర్కెలు తీర్చే లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం,స్వంత భూములున్నా పట్టించుకునే వారు కరువై అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని తెలిపారు. ఎంతో పరమపవిత్రమైన కామారెడ్డి జిల్లాలోని మూడు దేవాలయాలలో భక్తుల తాకిడికి తగ్గట్టుగా అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని, మరింత మెరుగైన వసతి,కనీస, మౌలిక సౌకర్యాలు తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) ద్వారా భాగస్వాములై సహాయ సహకారాలతో అన్ని సదుపాయాలు కల్పించాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు.బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి స్పందిస్తూ.. టీటీడీ బోర్డు ఛైర్మెన్ బి.ఆర్. నాయుడు ఇదే విషయమై తనతో మాట్లాడటం జరిగిందని, ఇటీవలే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సైతం ఉమ్మడి రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని చెప్పారని, దానికనుగుణంగా టీటీడీ పాలకమండలి సమావేశంలో చర్చిస్తామని అన్నారు.అయితే మూడు దేవాలయాల అధికారులతో సమన్వయం చేసుకొని మౌలిక సదుపాయాల కోసం కావల్సిన బడ్జెట్ అంచనాలతో కూడిన పూర్తి వివరాలను పంపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి పూర్వ కార్యకర్తలు జంగం నరేష్, కోడెం లక్ష్మీపతి, డా.వంగ రాహుల్ కుమార్,డా. తంగలపల్లి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పై కప్పుపెచ్చులు పడి విద్యార్థినికి గాయాలు

**సూర్య బిచ్కుంద :**



బిచ్కుంద మండలం దౌల్తాపూర్ గ్రామం లోని ప్రాథమిక పాఠశా లలో చదువుకుంటున్న విద్యార్థినిపై పాఠశాల భవనం పైకప్పు పెచ్చులు పడి మంగళవారం నాడు విద్యార్థినికి గాయాలయ్యాయి.దౌల్తాపూర్ గ్రామంలో గతం లో నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా శిదిలావస్థకు చేరింది. విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు తమ పిల్లలను ఆ భవనంలో కూర్చోబెట్టకూడదని బయట కూర్చోబెట్టి చదువు చెప్పాలని పలుమార్లు విన్నవించుకున్నారని తెలిపారు. అయినా పిల్లలను పాఠశాల భవనంలో కూర్చోబెట్టి చదువు చెప్పడం వల్ల మంగళవారం రోజున ప్రమాదమశాత్తు భవనం పైపెచ్చు ఊడి విద్యార్థిని పై పడడంతో విద్యార్థినికి గాయాలయ్యాయి. చాలాసార్లు పాఠశాల ఉపాధ్యాయులకు తమ పిల్లలను ఆ భవనంలో కూర్చోబెట్టి చదువు చెప్పకూడదని చెప్పాము... అయినా కూడా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంలో చదువు చెప్పడం వల్ల పైపెచ్చు ఊడి కడుపు భాగంలో పడిందని... అదే ఒకవేళ తల భాగంలో పడి ఉంటే పెద్ద ప్రమాదం సంభవించేదని వెంటనే ఆ పాఠశాల భవనాన్ని మార్చాలని విద్యార్థిని తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. - హన్మంత్ రావు, విద్యార్థిని తండ్రి

## కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించినట్లు చైర్మన్ రాజా గౌడ్ బుధవారం కామారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు ఈ సందర్భంగా సమావేశంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తకుండా తగిన సామాగ్రిని సమకూర్చాలని ఈ సమావేశం తీర్మానించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే గడిచిన మూడు నెలల్లో మార్కెట్ కమిటీ యొక్క ఆదాయ వేయాలను అభివృద్ధిపై చర్చించడం జరిగిందని అలాగే గ్రేట్ త్రి సెక్రటరీగా పని చేస్తున్న మృతి చెందిన నర్సింలు గారికి ఈ సమావేశం మౌనం పాటించి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానంద రెడ్డి డైరెక్టర్లు బలిపీశెట్టి లక్ష్మీరాజ్యం హౌస్ల బ్రహ్మం బుణామత్ గణేష్ నాయక్ దోమకొండ శ్రీనివాస్ మక్బూల్ రాజలింగం కొత్త అరవింద్ జ్యోతి రెడ్డి భూమయ్య సుదర్శన్ రావు జిల్లాల భూపతి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు ప్లేట్లను అందజేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని విశ్రాంత ఉపాధ్యాయుడు లయన్స్ క్లబ్ కార్యదర్శి మేకల విట్టల్ అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు తన తల్లిదండ్రులు రాములు, గంగవ్వల జ్ఞాపకార్థం కొరకు ఆరు అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు అన్నం తినే గిన్నెలను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నాడు.అలాగే వేసవి కాలం దృశ్య చిన్నారులు వేడికి ఇబ్బంది పడకుండా మండల పరిషత్ సుపరిండెంట్ భాను ప్రకాష్ అంగన్వాడి కేంద్రములో ఫ్యాన్ల కొనుగోలు కోసం 2000 రూపాయలు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమలతకి మరియు అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి మహబూబ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమలత, పంచాయతీ కార్యదర్శి మోహన్, అంగన్వాడీ టీచర్లు శివ జ్యోతి, నాగమణి, వనిత, అవారి గంగారాం, సానేపు గంగారాం తదితరులు ఉన్నారు.

## ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో పిల్లలకు కంటి పరీక్షలు

**సూర్య - బాన్సువాడ**



బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ ఏడవ అంగన్వాడి సెంటర్లో బుధవారం ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు డాక్టర్లు పలు సూచనలు చేశారు. పిల్లలకు ఫోన్లు ఇవ్వకూడదని, ఫోన్ల వలన కంటికి ఎఫెక్ట్ అవుతుందని వివరించారు . 50 మంది పిల్లలను పరీక్షించి వారికి మందులు రాసి ఇచ్చారు. కంటి సమస్య తీవ్రంగా ఉంటే పిల్లలకు తామే ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ అలీ, అంగన్వాడీ టీచర్ మహాదేవి, కవితా, సంధ్యా పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ పూజారి కుమారుడి విందుకు హాజరైన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెంకట్రాంరెడ్డి, సీనియర్ పాత్రికేయులు రాజేంద్రనాథ్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పంతులు సాయిబాబా ఆలయ పూజారి కుమారుని రిసెప్షన్ (విందుకు) ముత్యాపూ రాఘవులు ఫంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా చేశారు రిసెప్షన్ కి ఆహ్వానం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి కుడుముల సత్యనారాయణ సీనియర్ పాత్రికేయులు రాజేంద్రనాథ్ లు హాజరయ్యి నూతన వధూవరులకు ఆశీర్వదించారు.వారితోపాటు మాజీ ఎంపిటిసి షికావత్ అలీ,పిఎస్టిఎస్ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఆఫీజ్ పటేల్, వారాల సుభాష్ విశ్రాంత ఉపాధ్యాయుడు, శీనన్న, వెంకటేశం, పుండరీ వెంకటేశం, ఓర వీరేశం గుప్తా, వెంకటేశం,ఎర్ర శ్రీనివాస్ గుప్త, ప్రమోద్ రెడ్డి, పుండరీ వెంకన్న గుప్త తో పాటు తదితరులుపాల్గొన్నారు

## కాచాపూర్ గ్రామ సమస్యలు పరిష్కరించండి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్రి మహిపాల్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు బుధవారం ఎమ్మార్వో శివప్రసాద్ కు, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గ్రామ శివారులో ఉన్న ఎంఎస్ఎన్ కంపెనీ నుండి వెలువడుతున్న కాలుష్య ంపై, గ్రామంలో సిసి రోడ్డు ధ్వంసంపై, గ్రామ పంచాయతీ కార్యద ర్శి పై, గ్రామంలో తాగునీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవా లని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బురిగారి నర్సింలు,బిజెపి గ్రామ అధ్యక్షులు అనిల్ కుమార్, మండల బిజెపి ఉపా ధ్యక్షులు శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ సేవా సమితి సభ్యులు మద్రి స్వామి, మోహన్ గౌడ్, నవీన్ చారి పాల్గొన్నారు

## కంచర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగి ల్ విండో సొసైటీ పరిధిలోని కంచ ర్ల గ్రామంలో వరి ధాన్యపు కొనుగో లు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ బాల గోని రాజా గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ ధాన్యపు కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గుడిసె విట్టల్, సొసైటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, సొసైటీ సీఈవో మోహన్ గౌడ్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శీను, నాయకులు పొగాకు బాపు రెడ్డి, అఖిలపక్ష నాయకులు, రైతులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు మహర్దశ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించిందని, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుడు సిద్దేశ్వర్ గౌడ్ ఏర్పాటు చేసిన శ్రీకరి రైస్ డిపోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 40 లక్షల మందికి ఉపాధి చేకూరేలా సబ్సిడీ రుణాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఉన్నారు

## వరి కొనుగోలు కేంద్రాల వల్ల మహిళా సమైక్య సభ్యులకు లబ్ధి

**సూర్య- బిక్కనూర్**



వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల నిర్వాహణ బాధ్యతను మహిళా సమైక్య సభ్యులకు అప్పగించడం ద్వారా రైతులతో పాటు మహిళా సమైక్య సభ్యులకు లబ్ధి చేకూరుతు ందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని మల్లుపల్లిలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సమైక్య సభ్యులు, రైతులు పాల్గొన్నారు

## ఘనంగా బీరప్ప- కామరాతి కళ్యాణ మహోత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామంలో గ్రామ కురుమ సంఘ సభ్యులు నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయ ప్రారంభోత్సవం బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛాల మధ్య జరిగింది. అనంతరం ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి బీరప్ప- కామరాతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయ ప్రారంభోత్సవానికి గ్రామ కురుమ సంఘ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల కోసం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కురుమ సంఘ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# మందర్నలో ఘనంగా పాదుకా పల్లకి సేవ

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా సాలూర మండలం మందర్న గ్రామంలో బుధవారం జగద్గురు నరేంద్రాచార్యజీ మహారాజ్ వారి పాదుకా పల్లకి సేవ వైభవంగా ప్రారంభమైంది. గ్రామంలోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయం నుండి ప్రారంభమై ప్రధాన వీధుల్లో కొనసాగింది.గ్రామ శివారులోని పంట



పొలాల మధ్య ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకుంది. పల్లకిసేవ ముందు మహిళలు మంగళహారతులతో కలశాలతో ముందుకు నడిచారు. మందన్న గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలు మహారాష్ట్ర ప్రాంత ప్రజలు జిల్లాలోని వివిధ ప్రాంత ప్రజలు స్వామి వారి పాదుక దర్శనం కోసం అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు - తప్పిన పెనుప్రమాదం

**సూర్య - మోపాల్,**



నిజామాబాద్ పట్టణంలో పెను ప్రమాదంతప్పింది. నిర్మల్ జిల్లా బైంసా పట్టణానికి చెందినఒ కుటుంబం బేలోన టీఎస్18ఏ 0950, నంబర్ గల కారు లో నిజామాబాద్ కు ఓ శుభాకార్యములో పాల్గొనేందుకు వచ్చారు. కారు నిజామాబాద్ జిల్లా కేంద్రం రైల్వే స్టేషన్ వద్దకు రాగానే బ్రేక్ ఫెయిల్ అయ్యింది. దాంతో కారు వేగాన్ని కంట్రోల్ చేసుకుంటూ ఎన్టీఆర్ చౌరస్తా వైపు వచ్చాడు. చౌరస్తా వద్దకు రాగానే కారు కంట్రోల్ కాకపోవటంతో చౌరస్తా లో గల గణపతి ఆలయం ప్రహరీ గోడను ఢీ కొట్టి కారును ఆపుదామని అటు వైపు వచ్చాడు. అదే సమయంలో రైల్వే కామన్ నుండి కోర్టు చౌరస్తా వైపు యక్టివా పై వెళుతున్న సంజయ్ అనే యువకుడు బలంగా ఢీ కొట్టి ఆగిపోయింది. ఈ ఘటనలో సంజయ్ కు గాయాలు కావడంతో 108 అంబులెన్సు లో ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ ఘటనలో యాక్టివా పూర్తిగా దెబ్బతింది. నాలుగో టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన ఘటన పరిశీలించారు. అనంతరం భాధితుడు నుండి పిర్యాదు తీసుకోని కారు నడుపుతున్న వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేసారు. కారు కండిషన్ ఎలా ఉందొ ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటే ఇలాంటి ప్రమాదాలు అరికట్టవచ్చు.

## గ్యాస్ సిలిండర్ లీకైతే ఆందోళన చెందవద్దు

**సూర్య - మోపాల్**



గ్యాస్ సిలిండర్ లీకైతే ఆందోళన చెందకుండా చిన్న చిట్కాలతో ప్రమాదం నుంచి బయటపడొచ్చని అగ్ని మాపాక ఆధికారి నర్సింగ్ రావు పెర్కన్నారు.అగ్ని మాపాక వారోత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని పలు అపార్టుమెంట్ లలో అవగహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ లీకైతే తడిపిన గొనె సంచి సిలిండర్ పై కప్పితే మంటలు అర్ప వచ్చని తెలిపారు.ఈ సందర్భంగా వంట గ్యాస్ సిలిండర్ల ప్రమాదాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మధు, ప్రశాంత్, సురేందర్, సూరజ్, కిరణ్, ప్రశాంత్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన విజయ్ వీర్ గారి కుమారుని వివాహం ముత్యాపూ రాఘవులు ఫంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా చేశారు ఈ వివాహ ఆహ్వానం మేరకు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెంకట రామిరెడ్డి కాంగ్రెస్ నాయకులు కుడుముల సత్యనారాయణ , మాజీ ఎంపీ టీసీ శకా వత్ అలి, డైరెక్టర్లు సుఖేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం - గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ నిరుపేద ప్రజలకు వరం లాంటిదని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మల్లుపల్లి గిరిజన తండాలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారురాలు ఇంట్లో వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్ ఉన్నారు

## జాతీయ రహదారిపై పోలీసుల విస్తృత తనిఖీలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద, అలాగే సిద్ది రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో బుధవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు పోలీసులు వాహన తనిఖీ లను చేపట్టారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ నరేందర్ రెడ్డి ప్రత్యేక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమాలు విజయవంతం

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండ లంలో ఐసిడి ఎస్ ఆధ్వర్య ంలో అంగ న్వాడీ కేంద్రా లలో పోషణ పక్వాడా కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహిస్తు న్నట్లు మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరీ బాయి తెలిపారు. ఈనెల 8 నుంచి 22 వరకు 15 రోజుల పాటు ఈ పోషణ పక్వాడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలి పారు. దీనిలో భాగంగానే బుధవారం నాడు మండలం లోని జలాల్ పూర్ ,ఆత్మకూర్ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు, చిన్నారులకు అక్షరాభ్యా సం చేశారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా, ఆరోగ్యవం తంగా ఉండేందుకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వారికి అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరీ బాయి, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యుల సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాల్ రాజ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రియమైన కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులకు.. AITUC కామారెడ్డి కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం ఈనెల 18 తేదీన 10:30 కు నిర్వహించడం జరుగుతుంది ఈAITUCb సమావేశానికి రాష్ట్ర అధ్యక్షు లు రాష్ట్ర కార్యదర్శి. ఎండి యూసుఫ్. ఎస్ బాలరాజ్ మరియు రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ బాధ్యులు కౌన్సిల్ సమావేశానికి రావడం జరుగుతుంది కావున జిల్లాలో ఉన్న అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం....... విప్లవ అభినందనలతో ఏఐటీయూసీ కామా రెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు తదితరులు హాజరుకావాలని కోరుతున్నాం.

## ఈనెల 19న భూభారతిపై రైతులకు అవగాహన సదస్సు - తాసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మండలంలో ధరణి స్థానంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభా రతి చట్టానికి సంబందించి ప్రజలకు, రైతులకు అవగా హన కల్పించడానికి భూభారతి అవగాహన సదస్సు ను ఈ నెల 19న యెల్లారెడ్డి మండలంలో మీసన్ పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేస్తామని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం వరకు ఉంటుందని తాసిల్దార్ ప్రేమ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు మండల ప్రజలు రైతులు భూభారతి సదస్సుకు రావాలని కోరారు.

## రక్తహీనత లోపం లేకుండా చూసుకోవాలి

**సూర్య రెంజల్**



కిశోర బాలికలలో రక్తహీనత లోపం లేకుండా చూసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య సూచించారు. మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థినిలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థి నిలలో రక్తహీనత లోపం లేకుండా చూసుకోవాలని, ఐరన్ సంబంధి ంచిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. పోషక ఆహార పదార్థాల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. వేసవికాలంలో ఇంటివద్ద ఉన్న సమయంలో తల్లిదండ్రులతో చెప్పి మంచి ఆహార పదార్థాలను తీసుకోవ లన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రైతులను ఆగం చేస్తున్న అకాల వర్షం

**-పోతాయిపల్లి,కోమటిపల్లిలో వడగండ్ల వాన**



**సూర్య,లింగంపేట్**

ఆరుగాలం పండించిన వరి ధాన్యం అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారు. మొన్న పోల్కంపేట్,శెట్పల్లి,పరుమల్ల,అయ్యపల్లి గ్రామాల్లో బుధవారం లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి,కోమటిపల్లి గ్రామాల్లో వడగండ్ల వర్షం పడి కొనుగోలు కేంద్రాల వద్ద ఆర పెట్టిన వరి ధాన్యం,వర్షానికి కొట్టుక పోయి రైతులను ఆగం చేస్తుంది.వరి ధాన్యంపై టాపర్లు కప్పిన రాళ్లవానకు టాపర్లు చినిగిపోయి వారి ధాన్యం పూర్తిగా నాని ముద్దయిందన్నారు.చేతికి వచ్చిన వరి ధాన్యం నేలపాలు కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రారంభించి వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు విధించకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ ను త్వరలో పూర్తి చేస్తాం - హౌసింగ్ డీఈ సుభాష్

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మా ణాన్నీ త్వరగా పూర్తి చేస్తామని హౌసింగ్ డీఈ సుభాష్ తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్ర ం లో నిలిచిపోయిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పనులను పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పనులు పిల్లర్ల కోసం త్రవ్విన గుంతల వద్దే నిలిచిపోయాయి. 40 రోజుల వ్యవధిలోనే మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి చేస్తామని ముందు అధికారులు ప్రకటించినప్పటికీ, ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో రెండు నెలలు గడిచినా నిర్మాణం పనులు ముందుకు సాగకపోవడంతో హౌసింగ్ డీ ఈ సుభాష్ మండల కేంద్రానికి విచ్చేసి స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి తో చర్చలు జరిపి నిర్మాణం పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. మండలంలోని రామక్కపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించేం దుకు ముందుకు రాగా, అతనికి నిర్మాణం పనులు అప్పగించినట్టు తెలిపారు. నిర్మాణం పనులు వెంటనే చేపట్టి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత,కేసు నమోదు - ఎస్ఐ బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి తన ట్రాక్టర్ ద్వారా గునుకుల గ్రామ శివారులో గల నిజాంసాగర్ సాగర్ కెనాల్ నుండి ఎల్లారెడ్డి మండలం,లోని అన్నసాగర్ గ్రామం మీదుగా అజంబాద్ గ్రామం లో అధిక ధరలకు ఇసుక అమ్మడానికి తీసుకెళ్తున్నారు అనే సమాచారం మేరకు ట్రాక్టర్ దాని డ్రైవర్ ను అన్నాసాగర్ వద్ద పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు , ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ ఎవరైన అక్రమంగా ఇసుక తరలిస్తే కట్టిన చర్యలు తప్పవని ఎల్లారెడ్డి ఎస్.ఐ బొజ్జ మహేష్ హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com



# అప్పుల భారం ఉన్నా ... వాగ్దానాలను అమలు చేస్తున్నాం

## - మంత్రి జూపల్లి కృష్ణారావు - కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గత ప్రభుత్వ అసంబద్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్షేపించారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తోందని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని లబ్దిదారులకు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో మంత్రి చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు. అయినా కూడా ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల సాగు భూమి, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, సంవత్సరానికి 70 వేల కోట్ల రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. అప్పుల భారం వల్లనే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు



ఇప్పటికిప్పుడు తులం బంగారం అందించలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మిగితా అన్ని హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ పై రూ. 500 సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంపు, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ నిబద్ధత, ప్రజాపాలనకు నిదర్శనమని గుర్తు చేశారు. ధరణి వల్ల ఇబ్బందులు పడ్డ రైతులకు భూభారతి చట్టాన్ని తెచ్చి సాంత్వన చేకూరుస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ, రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనుందని తెలిపారు. కాగా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేస్తూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు వారికి చెక్కులు అందేలా ఏర్పాట్లు చేశామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఎవరు కూడా కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఫోన్ కు చెక్కు మంజూరీ సమాచారం అందుతుందని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఆర్మూర్ నియోజకవర్గంలోని 459 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున 4.59 కోట్ల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడం వల్ల చెక్కుల పంపిణీలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా కౌంటర్లను నెలకొల్పి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్ సత్యనారాయణ, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**- మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన**

జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద రూ. 3 కోట్లతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి డిమాండ్

**సూర్య కమ్మర్ పల్లి**

గ్రామస్థాయిలో గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బుధవారం కమ్మర్ పల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మండల తహసిల్దార్ , ఎంపీడీవో లను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడు షేక్ షాదుల్లా మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ ల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించడంతో పాటు ఎఫ్ టీ ఈ లుగా కన్వర్ట్ చేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని,తమ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ,పే స్కేల్ ను వర్తింపజేయాలని అన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు ఇచ్చి విధినిర్వాహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు.జి.ఓ నెం.4779 రద్దుచేసి,లిస్ట్ 3 కింద తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విదుల్లోకి తీసుకోవాలని కోరారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ. 25 వేలు ఇవ్వాలని కోరారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దేవి హరీష్,కార్యదర్శి సాదుల రాజేశ్వర్, సభ్యులు జంగింటి గోపాల్,కానూరు లస్మన్న,పసుపుల లక్ష్మీ రమ ద్యావతి అశ్వపతి,యాటా నవీన్, మేకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఈనెల 17 నుండి 30 వరకు

# భూ భారతి పై రైతులకు ప్రజలకు అవగాహన సదస్సులు

## - ఆర్డీవో మన్నే ప్రభాకర్

**సూర్యఎల్లారెడ్డి**



డివిజన్ లో ఈనెల 17 నుండి భూభారతి పై రైతులకు ప్రజలకు అవ గాహన కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ మన్నే ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... రెవిన్యూ సదస్సులో లింగం పేట్ ను పైలెట్ మండలం లో ఈ నెల 17 నుండి 30 వరకు నిర్వహిస్తున్నట్లు ఎలారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ రెవిన్యూ సదస్సు నిర్వహిస్తామని, ఇందుకు రెవిన్యూ అధికారులు సిబ్బందితో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు పోతాయిపల్లి, బోనాల గ్రామాలో, 19 న బాయంపల్లి కన్నాపూర్, 21 న పరుమళ్ళ, పోలకంపేట, 22 న ఎల్లారం, మెంగారం, 23 న రాంపూర్, జల్దిపల్లి 24 న బాణాపూర్, కోర్పోలే, లింగంపల్లె 25న భవానీపేట్, మంబాజీపేట, లింగం పేట్, 26 న కంచమహల్, 3 కొండాపూర్,నల్ల మడుగు, షేట్పల్లె సంగారెడ్డి 30 శెట్టిపల్లి ,మోతె గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సదస్సులలో తాసిల్దార్ సురేష్ బృందం, ఎల్ చరణ్ సింగ్, నయ్యబ్ తాసిల్దార్ బృందాలతో ఆయా గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ప్రజలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి పై బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

**సూర్య బాల్కొండ**



ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి ని అరెస్ట్ చేసి విచారణ జరిపి ఎమ్మెల్యే లను కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలన్న పారిశ్రామిక వేత్తలు,బిల్డర్ల ను గుర్తించి చట్ట ప్రకారం శిక్షించాలని ఈరోజు బాల్కొండ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో అయనతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో రైఫిల్ విభాగం లో సిల్వర్ మెడల్ సాధించిన మహిళా సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూరు**



18వ ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ ( స్పోర్ట్స్ ) ఛాంపియన్ షిప్ - 2024 జాతీయ స్థాయిలో 24 మార్చ్ నుండి 29 మార్చ్ 2025 వరకు జాతియ స్థాయిలో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి రైఫిల్ క్రీడల యందు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ నుండి %జ౧%. మాధవి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ : 2377, %ూ=% హెడ్ క్వార్టర్ పాల్గొనడం జరిగింది. ఇట్టి క్రీడలలో %జ౧%. మాధవికి సిల్వర్ మెడల్ లభ్యం అయింది. ఇట్టి సిల్వర్ మెడల్ మరియు ప్రశంసా పత్రం నేడు నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో లిపోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. చేతుల ద్వారా ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం పేరు నిలబెట్టడం ఎంతో సంతోషకరమైందని ఇదేవిధంగా భవిష్యత్తులో ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ప్రాతినిధ్యం వహించి ఎన్నో మెడల్స్ సాధించి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క సిబ్బంది ఇదే స్ఫూర్తితో రానించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ ( అడ్మిన్), శ్రీ తిరుపతి ( వెల్ఫేర్ ) పాల్గొనడం జరిగింది

# పాఠశాలలను పరిశీలించిన చాత్రోపాధ్యాయులు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ పాఠశాలల యూడైస్ ప్లస్ వెరిఫికేషను బీఈడీ,డిఎడ్ చాత్రోపాధ్యాయులు పరిశీలించారు.బుధవారం నిజామాబాద్ జిల్లా ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ పోర్టల్ వెరిఫికేషన్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బోనాల్ స్కూల్ తండా,లింగంపేట్ జెడ్పి జిహెచ్ఎస్ పాఠశాల,రాంపల్లి,రాంపల్లి తండా,రాంపల్లి కొనతాండ, పాఠశాలలను సందర్శించి పాఠశాలల నిర్వహణ స్కూల్ యాజమాన్య పరిస్థితులు,వసతులు,తరగతి గదులు,ఆటస్థలం, వంటగదులు ,రికార్డులు ,పిల్లల వివరాలు,ఉపాధ్యాయుల వివరాలు పరిశీలించారు .ప్రధానోపాధ్యాయులు ఇంతకుముందు ఆన్లైన్ చేసిన నమోదుకి ప్రస్తుతం చేస్తున్న ఫిజికల్ వెరిఫికేషన్ కి ఏదైనా తప్పు నమోదు అయినాయని గుర్తించారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి,బోనాలు తాండ ప్రధానోపాధ్యాయులు రజిని ప్రియ, ఉపాధ్యాయులు ప్రియా,స్వప్న,సాయి చందన,లింగం, చాత్రోపాధ్యాయులు,స్నేహ,ప్రీతి, సిఆర్పిలు సత్యనారాయణ, గంగాధర్,విజయ్, సంఘ గౌడ్,పాల్గొన్నారు.

# విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ విగ్రహాల ఊరేగింపు

**సూర్య రెంజల్**

మండలంలోని కందకుర్తి లో గల స్కంద ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శ్రీ విఘ్నేశ్వర- శ్రీ కుమారస్వామి(స్కంద)- శ్రీ రుక్మిణి పాండురంగ- శ్రీ కేశవా మూర్తి విగ్రహాలను ఊరేగింపు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. మూడు రోజులపాటు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని గ్రామ దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు విగ్రహాల ఊరేగింపు తో ప్రారంభమై విగ్నేశ్వర పూజ, యాగశాల ప్రవేశము, అగ్ని ప్రతిష్టా జల దివాసము, ఆరతి మంత్రపుష్పము, రెండవ రోజు గురువారం రోజు నాడు గోపూజ, విగ్నేశ్వర పూజ, నవగ్రహాల మండ పూజ, వాస్తు పూజ, ఆవాహిత మండల హెూమము, పుష్ప దివాసము, హారతి మంత్రపుష్పము, శుక్రవారం రోజున గోపూజతో మొదలుకొని యంత్ర ప్రతిష్టాపన, శిఖర యంత్ర ప్రతిష్టాపన, బలిదానము, పూర్ణహుతి, హారతి మంత్రపుష్పములను చేసి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపనను కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి చేతుల మీదుగా చేపట్టడం జరుగుతుందన్నారు. చివరి రోజు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని హిందూ బంధువులందరూ, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.



## పశు కళ్యాణ సమితి ఏర్పాటు పశు వైద్య ఆస్పత్రుల మౌలిక వసతులు

# అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పశు కళ్యాణ సమితి ఏర్పాటు – జిల్లా పశువైద్య ఆసుపత్రుల మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ముందడుగు కామారెడ్డి జిల్లా పరిధిలోని ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రుల మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా పశు కళ్యాణ సమితిను బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమితి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాష్ట్రాలకు మూలధన పెట్టుబ ుల కోసం ప్రత్యేక సహాయం (%బాూజ×%) పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించి పశు వైద్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఈ నూతనంగా ఏర్పాటైన కార్యనిర్వాహక కమిటీలో భాగంగా: జిల్లా కలెక్టర్




శ్రీ అశిష్ సంగ్వాన్, అధ్యక్షులుగా డా. సంజయ్ కుమార్, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి, కామారెడ్డి – కన్వీనర్‌గా ఎం. మురళి, జిల్లా పంచాయతీ అధికారి (%ఞూా%), కామారెడ్డి చంద్ర నాయక్, సీఈఓ, జెడ్పీ కామారెడ్డి, శ్రీధర్ శర్మ, ఎన్జీవో ప్రతినిధి, కామారెడ్డి,డా. ఏ. శ్రీనివాస్, సహాయక సంచాలకులు, పశు వైద్యశాల, దోమకొండ గారు సభ్యులుగా వ్యవహరిస్తారు. ఈ సమితి జిల్లాలోని పశువైద్య ఆసుపత్రుల నిర్మాణ, పునరుద్ధరణ, ఆధునిక పరికరాల సమకూర్చడం, మరియు పశు సంక్షేమానికి అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి అనుసంధానంగా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా గ్రామీణ పశుసంక్షేమ రంగానికి ఓ మైలురాయిగా సేవలు అందించాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, సంజయ్ కుమార్, జిల్లా పశు వైద్య అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వాల వైఫల్యాల వల్లనే అభివృద్ధి కుంటుపడుతోంది

### - మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య రెంజల్**

గత ప్రభుత్వాల వైఫల్యాల వల్లనే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుందని బోధన్ ఎమ్మెల్యే, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గతంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల వల్లనే రాష్ట్రంలో అభివృద్ధి జరగకుండా కుంటుపడుతుందని, లక్షల కోట్ల అప్పులను ప్రభుత్వానికి అప్పగించారని అయినా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపించడం



జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతులు కూడా షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభించుక ొనేందుకై చెరుకు పంట వైపు మొగ్గు చూపాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనే రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, హమాలీల కొరుతా మరియు గని సంచుల కొరత లేకుండా ఐకెపి మరియు సొసైటీ సిబ్బంది అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ భూమారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయా రెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, సాయిలు, వరలక్ష్మి,రాజు, గంగాధర్, రామ్ రెడ్డి, కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు గడుకు గంగాధర్, సిహెచ్ రాములు సాయా రెడ్డి, జావిదొద్దీన్, మోహన్, ధనుంజయ్, బాబన్న,సాయిబాబాగౌడ్, సురేందర్ గౌడ్, కార్తీక్, కిరణ్, నితిన్, శ్రీకాంత్, సురేష్ పాటిల్, సల్మాన్, సద్దాం పోచయ్య, రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలు కడుపునిండా తినడానికే సన్న బియ్యం

### - జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు
### - అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి
### - లబ్ధిదారులతో సహపంక్తి భోజనం చేసిన మంత్రి

**ఆర్మూర్ ప్రతినిధి (సూర్య).**

రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినడానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం ఆర్మూర్ పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపారని అన్నారు. ఇతరులకు విక్రయించే వారిని ఆయన పేర్కొన్నారు. కానీ ఈ ప్రభుత్వం పేద సామాన్య ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టేందుకే సన్నబియ్యం ప్రవేశపెట్టామని ఆయన చెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువు వద్ద 4 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ ఆమ్దాన్ లతో కలిసి శంకుస్థాపన



చేశారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు లక్కారం తవ్వన్న ఉమ్మడి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి లబ్దదారుల కుటుంబాల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం ఎలా ఉన్నాయంటూ పలకరించారు. ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని మీలాంటి కుటుంబాలను చూడటం మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కామారెడ్డి పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలి

### - జిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నూతనంగా కొనుగోలు చేసిన నీటి ట్యాంకర్లకు బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, పట్టణంలో నీటి సరఫరాకు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కామారెడ్డి పట్టణంలో ఇప్పటికే 8 ట్యాంకర్ల ద్వారా ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉన్న వార్డుల్లో నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని, పట్టణ విస్తీర్ణం పెరగడం, నీటి ఎద్దడి తలెత్తడంతో కొత్తగా 50 లక్షల రూపాయలతో ఐదు నీటి ట్యాంకర్లు కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వేసవి కాలంలో నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటిని సరఫరా చేసి ప్రజల సమస్యలను తీర్చాలని అధికారులకు సూచించారు. అలాగే 40 లక్షలతో కొనుగోలు చేసిన జె.సి.బి. కి కూడా పూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్.ప్రక్రియ కొనసాగే నా తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని మున్సిపల్ బోర్ల నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న వాటిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి విజయ్ పాల్ రెడ్డి, మున్సిపల్ ఏఈ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హత్య చేస్తే శిక్ష తప్పదు హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు తో పాటు నాలుగు వేల రూపాయల జరిమానా విధింపు

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తల్లి తూకమని ఎలియాస్ పంచశీల మృతురాలు ఇంట్లో ఉరివేసుకొని చనిపోయి ఉన్నదని గ్రామస్తుల ద్వారా తెలుపగా పోలీసులు వెళ్లి చూసేసరికి తన తల్లి మరణం పై అనుమానం ఉన్నదని మద్నూర్ పోలీస్ స్టేషన్ నందు మృతురాలు కొడుకు నేరేవారు వేరుశెట్టి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. పరిశోధనలో భాగంగా మృతురాలి కుమారుడు బంధువులు గ్రామస్తులను విచారించి తలారి ఇలియాస్ సంతోష్ ను నేరస్తునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. తూకమని ఏ పంచశీల మృతురాలు అదే గ్రామానికి చెందిన తలారి బాగాలి వారి సంతోష్ తొ పరిచయం ఏర్పడి చనువుగా ఉండేది అదే సమయంలో నేరస్తుడైన సంతోష్ కి పెళ్లి సంబంధాలు కూడా వస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మృతురాలు నన్ను పెళ్లి చేసుకోమని అడగగా నేరస్తుడు ఎట్టైనా మృతురాలిని పెళ్లి చేసుకోవద్దని మనసులో పెట్టుకొని మృతురాలి నోరు ముక్కు భాగం పై మెత్తబట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడు. ఈ విషయంలో సాక్షాలను విచారించి సాక్షదారాలను సేకరించి నేరస్తుడిపై కోర్టుయందు అభియోగపత్రం వేయడంతో కేసులోని సాక్షులు విచారించి సాక్షదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగిందని జిల్లా న్యాయమూర్తి సి ఎస్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ నిందితునికి జీవిత ఖైదీలతోపాటు నాలుగువేల రూపాయలు జరిమానవిదిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. పోలీసులు తరఫున వాదనలు వినిపించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్ ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసి అప్పటి బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ సాజిద్ నవీన్ ఎస్ఐ అశోక్ కుమార్ ప్రస్తుత బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ ఎస్ఐ విజయ్ కొండ కోర్టు లైజానింగ్ ఆఫీసర్ ఎస్సై మురళి, శ్రీనివాస్, సాయి, మరియు కృష్ణ గార్లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# విద్యార్థిని విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## - నాగిరెడ్డిపేట ఎస్సై మల్లారెడ్డి

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

విద్యార్థినీలు అపరిచిత వ్యక్తులతో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నాగిరెడ్డిపేట ఎస్సై మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం సభ్యులు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు షీ టీం తదితరాంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎస్ఐ మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులలో బావులు, చెరువులు, నదులలోకి సరదాగా ఈత కోసం వెళ్లి ప్రాణాల మీదికి కొని తెచ్చుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులు



ఆడపిల్లలను తాకరాని చోట తాకితే తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లు వాడే సమయంలో సోషల్ మీడియాలో వచ్చే వార్తలు, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థినిలకు ఏమైనా సమస్యలు ఎదురైతే షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు, ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీం బృందం, ఆంటీ ఉమెన్ ట్రాఫికింగ్ , భరోసా టీం, కళాబృందం సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ గీత, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలు సాధించేలా బోధన చేయాలి

## - ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య రెంజల్**



విద్యార్థులు తరగతులలో మంచి ఫలితాలు సాధించేలా విద్య బోధన చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని ధూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి తరగతి గదుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులకు మంచి విద్య బోధన అందించినట్లయితే ఉత్తమ ఫలితాలను సాధించడం జరుగుతుందన్నారు. రాబోయే పాఠశాల ప్రారంభోత్సవం సమయానికి జరుగుతున్నటువంటి తరగతులకు గదుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషన్ రెడ్డి, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, మాజీ సర్పంచ్ సాయ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ రాములు, గుజ్జుల సాయరెడ్డి, బాబన్న, సాయిబాబాగౌడ్, ఉపాధ్యాయ బృందం, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య రెంజల్**

మండలంలోని దూపల్లి లో హలో అభివృద్ధి కార్యక్రమాలలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. బుధవారం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైనటువంటి పది లక్షల రూపాయలతో నిర్మాణాలు కార్యక్రమానికి భూమి పూజ చేపట్టారు. ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి 12 లక్షల రూపాయలతో నిధులతో గోదామును నిర్మాణం చేపట్టగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ భూమారెడ్డి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయా రెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, సాయిలు, వరలక్ష్మి,రాజు, గంగాధర్, రామ్ రెడ్డి, కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు గడుకు గంగాధర్, సిహెచ్ రాములు సాయా రెడ్డి, జావిదొద్దీన్, మోహన్, ధనుంజయ్, సాయిబాబాగౌడ్, సురేందర్ గౌడ్, కార్తీక్, కిరణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జాతీయస్థాయిలో రైఫిల్ విభాగం లో సిల్వర్ మెడల్ సాధించిన మహిళా సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్

**సూర్య ఇందూరు**

18వ ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ ( స్పోర్ట్స్ ) ఛాంపియన్ షిప్ – 2024 జాతీయ స్థాయిలో 24 మార్చ్ నుండి 29 మార్చ్ 2025 వరకు జాతియ స్థాయిలో మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి రైఫిల్ క్రీడల యందు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ నుండి %జు%. మాధవి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ : 2377, %ూా=% హెడ్ క్వార్టర్ పాల్గొనడం జరిగింది. ఇట్టి క్రీడలలో %జు%. మాధవికి సిల్వర్ మెడల్ లభ్యం అయింది. ఇట్టి సిల్వర్ మెడల్ మరియు ప్రశంసా పత్రం నేడు నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో లిపోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్. చేతుల ద్వారా ప్రధానం చేయడం జరిగింది.ఈ సంద`ర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం పేరు నిలబెట్టడం ఎంతో సంతోషకరమైందని ఇదేవిధంగా భవిష్య త్తులో ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ప్రాతినిధ్యం వహించి ఎన్నో మెడల్స్ సాధించి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క సిబ్బంది ఇదే స్ఫూర్తితో రానించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ ( అడ్మిన్), శ్రీ తిరుపతి ( వెల్ఫేర్ ) పాల్గొనడం జరిగింది

# పాఠశాలలను పరిశీలించిన చాత్రోపాధ్యాయులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని వివిధ పాఠశాలల యూడైస్ ప్లస్ వెరిఫికేషను బీఈడీ,డిఎడ్ చాత్రోపాధ్యాయులు పరిశీలించారు.బుధవారం నిజామాబాద్ జిల్లా ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ పోర్టల్ వెరిఫికేషన్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బోనాల్ స్కూల్ తండా,లింగంపేట్ జెడ్పి జిహెచ్ఎస్ పాఠశాల,రాంపల్లి,రాంపల్లి తండా,రాంపల్లి కొనతాండ, పాఠశాలలను సందర్శించి పాఠశాలల నిర్వహణ స్కూల్ యాజమాన్య పరిస్థితులు,వసతులు,తరగతి గదులు,ఆటస్థలం, వంటగదులు ,రికార్డులు ,పిల్లల వివరాలు,ఉపాధ్యాయుల వివరాలు పరిశీలించారు .ప్రధానోపాధ్యాయులు ఇంతకుముందు ఆన్లైన్ చేసిన నమోదుకి ప్రస్తుతం చేస్తున్న ఫిజికల్ వెరిఫికేషన్ కి ఏదైనా తప్పు నమోదు అయినాయని గుర్తించారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి,బోనాలు తాండ ప్రధానోపాధ్యాయులు రజిని ప్రియ, ఉపాధ్యాయులు ప్రియా,స్వప్న,సాయి చందన,లింగం, చాత్రోపాధ్యాయులు,స్నేహ,ప్రీతి, సిఆర్పిలు సత్యనారాయణ, గంగాధర్,విజయ్, సంఘ గౌడ్,పాల్గొన్నారు.

# విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ విగ్రహాల ఊరేగింపు

**సూర్య రెంజల్**

మండలంలోని కందకుర్తి లో గల స్కంద ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శ్రీ విఘ్నేశ్వర– శ్రీ కుమారస్వామి(స్కంద)– శ్రీ రుక్మిణి పాండురంగ– శ్రీ కేశవా మూర్తి విగ్రహాలను ఊరేగింపు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. మూడు రోజులపాటు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని గ్రామ దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు విగ్రహాల ఊరేగింపు తో ప్రారంభమై విగ్నేశ్వర పూజ, యాగశాల ప్రవేశము, అగ్ని ప్రతిష్టా జల దివాసము, ఆరతి మంత్రపుష్పము, రెండవ రోజు గురువారం రోజు నాడు గోపూజ, విగ్నేశ్వర పూజ, నవగ్రహాల మండ పూజ, వాస్తు పూజ, ఆవాహిత మండల హెూమము, పుష్ప దివాసము, హారతి మంత్రపుష్పము, శుక్రవారం రోజున గోపూజతో మొదలుకొని యంత్ర ప్రతిష్టాపన, శిఖర యంత్ర ప్రతిష్టాపన, బలిదానము, పూర్ణహుతి, హారతి మంత్రపుష్పములను చేసి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపనను కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి చేతుల మీదుగా చేపట్టడం జరుగుతుందన్నారు. చివరి రోజు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని హిందూ బంధువులందరూ, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి పై బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

**సూర్య బాల్కొండ**

ఎమ్మెల్యే కొత్త ప్రభాకరరెడ్డి ని అరెస్ట్ చేసి విచారణ జరిపి ఎమ్మెల్యే లను కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలన్న పారిశ్రామిక వేత్తలు,బిల్డర్ల ను గుర్తించి చట్ట ప్రకారం శిక్షించాలని ఈరోజు బాల్కొండ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో అయనతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహిళా కానిస్టేబుల్ కు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని వర్టికల్ రిసెప్షన్ మహిళా కానిస్టేబుల్ లకు రిసెప్షన్ వర్టికల్ మీటింగ్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ యం. శ్రీ రాజేష్ చంద్ర ప్రతి పిటిషన్ దారుడు ఇచ్చే పిటిషన్‌ను తక్షణమే నమోదు చేసి, వెంటనే రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ వర్టికల్ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగాలని మరియు ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అక్కడి నుండే పోలీసుల పనితీరు ప్రజలు గమనిస్తారని దీనిని గమనించి వర్టికల్ ప్రజలకు తగిన రీతిలో సహాయం చేసి పిటిషన్ దారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన సూచించారు.అప్పుడే పోలీసులపై నమ్మకం పెరుగుతుందని ఆయన అన్నారు. జాగ్రత్తతో తమ విధులను నిర్వహించాలని సూచించారు.

# హరీష్ రావుకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు

**సూర్య నిజాంసాగర్**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు మాజీ మంత్రి హరీష్ రావుకు ఆయన కూతురి వివాహ ఆహ్వాన పత్రికను హైదరాబాదులోని హరీష్ రావు స్వగృహంలో బుధవారం అందజేశారు. ఆయన కూతురు వివాహం ఈనెల 20న కామారెడ్డి లోని సత్య కన్వెన్షన్ హాల్ లో జరగనుంది. ఈ వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

# ఈనెల 17 నుండి 30 వరకు భూ భారతి పై రైతులకు ప్రజలకు అవగాహన సదస్సులు

## - ఆర్డీవో మన్నే ప్రభాకర్

**సూర్య,ఎల్లారెడ్డి**

డివిజన్ లో ఈనెల 17 నుండి భూభారతి పై రైతులకు ప్రజలకు అవగాహన కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ మన్నే ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... రెవిన్యూ సదస్సులో లింగం పేట్ ను పైలెట్ మండలం లో ఈ నెల 17 నుండి 30 వరకు నిర్వహిస్తున్నట్లు ఎలారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ రెవిన్యూ సదస్సు నిర్వహిస్తామని, ఇందుకు రెవిన్యూ అధికారులు సిబ్బందితో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు పోతాయిపల్లి, బోనాల గ్రామాలో, 19 న బాయంపల్ని కన్నాపూర్, 21 న పరుమళ్ళ, పోలకంపేట, 22 న ఎల్లారం, మెంగారం, 23 న రాంపూర్, జల్దిపల్లి 24 న బాణాపూర్, కోర్పోలే, లింగంపల్లె 25న భవానీపేట్, మంబాజీపేట, లింగం పేట్, 26 న కంచమహల్, 3 కొండాపూర్,నల్ల మడుగు, షేట్పల్లె సంగారెడ్డి 30 శెట్టిపల్లి ,మోతె గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సదస్సులలో తాసిల్దార్ సురేష్ బృందం, ఎల్ చరణ్ సింగ్, నయ్యబ్ తాసిల్దార్ బృందాలతో ఆయా గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ప్రజలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.